తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న

సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

గురువారం 13-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 53 వెల : 06 రూ

## అసెంబ్లీలో అడుగుపెట్టిన కేసీఆర్



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం ఉదయం కేసీఆర్ అసెంబ్లీకి చేరుకున్నారు. ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి వచ్చిన తమ అధినేతకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆయనకు అసెంబ్లీ గేటు వద్ద స్వాగతం పలికారు. పార్టీ ఎమ్మెల్యేలు వెంటరాగా కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమై సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ సీఎం కేసీఆర్ పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. సభలో అనుసరించాల్సిన పద్ధతిపై దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

## ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్

- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు




ఈ నెల 19వ తేదీన తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. ఈ నెల 14వ తేదీన హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవును ప్రకటించారు. ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు వివిధ పద్దులపై చర్చ చేపట్టనున్నారు.

## మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన

- మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ
- మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ
- అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం
- ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమన్న మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## తెలంగాణ ఉద్యమానికి పునాదులు నిరుద్యోగులే

హైదరాబాద్: నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36. 7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25 వేల వరకు ఖర్చవుతుంటే.. ప్రభుత్వ బడుల్లో రూ. లక్ష వరకు ఖర్చవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలి. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వం అండగా ఉంది. విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించాం" అని సీఎం వివరించారు.





## చావు డప్పు కొట్టాల్సింది పోయి.. పెళ్లి డీజే చేశారు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరిస్తున్నట్లుగా గవర్నర్ ప్రసంగా సాగిందని విమర్శ
- గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేత ప్రెస్ మీట్‌లా ఉందని ఎద్దేవా
- గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారన్న కేటీఆర్



తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు. 420 హామీల్లో ఒక్క హామీ నెరవేర్చకుండా లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గవర్నర్ మందలిస్తారని భావించామని, కానీ గాంధీ భవన్‌లో కార్యకర్తలా ప్రసంగించారని ఆయన విమర్శించారు. ఒక్క కొత్త ప్రాజెక్టుకు ఇటుక కూడా ఈ ప్రభుత్వం పెట్టలేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. దావోస్ ద్వారా లక్షా డెబ్బై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని డబ్బా కొట్టారని, కానీ తాము తీసుకొచ్చిన కంపెనీలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని అన్నారు. రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని ఆరోపించారు. ఈ ప్రసంగంతో గవర్నర్ స్థాయిని తగ్గించారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో రైతులకు భరోసా ఇచ్చే ఒక్క మాట కూడా లేదన్నారు.

(మిగతా 2 వ పే.లో)

# కల్తీ లేని పెట్రోలే లక్ష్యం

సిద్దిపేట పవర్: సిద్దిపేట:– కల్తీ లేని పెట్రోలే లక్ష్యం అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ పెట్రోల్ పంపులు డీజిల్,





పెట్రోల్ లో ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ గా ఉంటుందన్నారు. సిద్దిపేట ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు కల్తీ లేని పెట్రోల్, డీజిల్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పెట్రోల్ బంకులో పోలీస్ కుటుంబ సభ్యులకు మెయింటెనెన్స్ ఖర్చులతో పాటు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఐఓసీ సీనియర్ మేనేజర్ కోసూరి శ్రీనివాస్, అమిత్ కుమార్ మేనేజర్ సిద్దిపేట్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు/ సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమానత్వం ఇంటి నుంచి ప్రారంభం కావాలి

సిద్దిపేట పవర్: మహిళల సమానత్వం ఇంటి నుచ్చే ప్రారంభం కావాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ బి. అనురాధ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు మహిళా దినోత్సవం జరుపుకునే రోజు రావాలని పేర్కొన్నారు. అమ్మాయిల చదువు ఇంటికి వెలుగని, మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే దావఖానలో చూపించుకోవాలన్నారు.







మహిళా సాధికారతకు విద్య ముఖ్యమని, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించడమే అసలైన అభివృద్ధి అన్నారు. అదేవిధంగా మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురువులపై ఉందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళలు, ఆడపిల్లలు జీవితంలో ఎదగాలంటే ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యమన్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది లేదన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని, ఆ ప్రాంతమంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో తులతూగుతుందని పురాణాలు కూడా చెబుతున్నాయన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా సిపిఎంస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళా రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామని పెడతారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించడంతోపాటు మేమంటో అందజేసి శాలువతో సన్మానించారు.

# హిందూ సేవాసమితి ఆధ్వర్యంలో పండ్ల బండ్ల పంపిణీ !!

సిద్దిపేట పవర్: సుచి శుభ్రత కలిగిన పండ్లు అమ్మాలనే ఉద్దేశ్యం తో హిందూ సేవ సమితి ఆధ్వర్యంలో పండ్ల బండ్లను పంపిణీ చేసినట్లు దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో హిందూ సేవ సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు రెండవ విడత20 తోపుడు బండ్లను పంపిణీ చేసి మాట్లాడారు.గతనెల 24 రోజున దాతల సహకారంతో 20బండ్లను పంపిణీ చేశామని తెలిపారు.హిందువుల పండ్ల బండ్లపై హిందువులు పండ్లు కొనుగోలు చేయాలని కోరారు.ముస్లింల బండ్లపై పండ్లు కొనుగోలు చేస్తే ఉమ్మి వేస్తున్నారని అన్నారు.దాతల సహకారంతో మరిన్ని పండ్ల బండ్లు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాసంగారి వెంకట్ బీజేపీ నేతలు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పాలన లో కాంట్రాక్ట ర్లను పెంచి పోషించారు

**-.కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి పని కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడే వ్యక్తుల కు ఇస్తాము పూజల హరికృష్ణ .**

సిద్దిపేట పవర్: సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామం రాఘవేంద్ర కాలనీ లో MGNREGS పతకం ద్వారా 20 లక్షల తో సీసీ రోడ్లు కు, %ూణఖీ% ద్వారా 3 లక్షల తో బోర్ కి శంకుస్థాపన చేసిన పూజల హరికృష్ణ, ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడు తూ గత 40 ఏళ్ళు నుండి మామ అల్లుడు సిద్దిపేట నియోజకవర్గం ను అభివృద్ధి పేరుతో దోచుకొన్నారని





సిద్దిపేట నియోజకవర్గం లోని పల్లెలను గ్రామాలను అభివృద్ధి చేస్తే నియోజకవర్గ గ్రామాల ప్రజలు మౌలిక అవసరాలకు ఎందుకు దూరం అయ్యారని ప్రశ్నించారు, బీజేపీ పార్టీ నుండి సడిమెలా ఆంజనేయులు , బి ఆర్ అస్ నాయకులు పోచయ్య, దేవయ్య లు వారి టీం తో కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది....హౌఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, షాబుద్దీన్,పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు, బుస్సాపూర్ మాజీ సర్పంచ్ కేదరి సదాశివ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సడిమెల బాలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకయ్య, వార్డ్ మెంబెర్స్ రేణుకా, నాయకులు, గ్రామస్తులు.

# మాదిగలకు సముచిత న్యాయం వెంటనే జరగాలి

**- మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సముచిత న్యాయం చేయాలి**

**- సిద్దిపేట కలెక్టరేట్ రెండో రోజు నిరసన కార్యక్రమం**

సిద్దిపేట పవర్: ఎస్సీ వర్గీకరణచేసిన తర్వాతనే గ్రూప్ ఫలితాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిలిచిన కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పేర్క పరశురాం అన్నారు.. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగలకు సముచిత న్యాయం కలిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పూర్తి బిల్లు ఆమోదించాలని మందకృష్ణ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముందు రెండో రోజు సిద్దిపేట పట్టణ అంబేద్కర్ నగర్ పక్షనా జువ్వన ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు కచ్చితంగా న్యాయం చేస్తారని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పడం గ్రూప్ 1.2.3. ఫలితాలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు.. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలుచేసిన తర్వాత నే ఎస్సి వర్గీకరణ పూర్తి బిల్లు విడుదల చేయాలని ఒకవేళ ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు పూర్తి బిల్లు ఆమోదించి మాదిగలకు సమచిత న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బయ్యారం ఇస్తారి,ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం ,నర్సింలు శ్రీనివాస్, గుడి కందుల నరేష్, స్వామి, మల్లేశం, మదాసు బాబు, చెప్యాల కిట్టు, బెజ్జంకి గంగారం, చేప్యాల యాదగిరి, కొల్లూరు ప్రసాద్, పల్లె రాజు, కర్రెల రాజు, తదితరులు పాల్గొన్నారు..



# చావు డప్పు కొట్టాల్సింది పోయి.. పెళ్లి డీజే చేశారు

ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు సాంత్వన, భరోసా ఇచ్చే మాట రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. సాగునీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యలపై గవర్నర్ ప్రసంగంలో ఊసు లేదన్నారు. గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలు ఏమీ లేవని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్ల వరిధాన్యం ఉత్పత్తిలో భారతదేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అయిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పించారని, 14 నెలల కాలంలో ఇదంతా చేశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలోనే వరిధాన్యంలో తెలంగాణ ముందు నిలిచిందన్నారు. కాంగ్రెస్ హయాంలో పంటలు ఎండబెట్టడం వల్ల, రైతు బంధు ఇవ్వకపోవడం వల్ల, విద్యుత్ అస్తవ్యస్తం వల్ల, రైతుల ఆత్మహత్య వల్ల ఈ ఏడాది కాలంలో తెలంగాణ నెంబర్ వన్ అయిందా? అలా చెప్పడానికి సిగ్గుండాలని దుయ్యబట్టారు. లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంటే రైతులను ఓదార్చడానికి ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే రావడం లేదని ఆయన అన్నారు. ఊళ్లల్లోకి కాంగ్రెస్ నేతలు వస్తే ప్రజలు, రైతులు తరిమి తరిమి కొడుతున్నారని అన్నారు.తెలంగాణలోని ఏ గ్రామంలో కూడా 25 శాతం నుండి 30 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరుకు కూడా వెళ్లి చూద్దామని సవాల్ చేశారు. లక్షా అరవై రెండు వేల కోట్ల రూపాయల అప్పు చేసి ఒక్క పథకాన్ని కూడా ప్రారంభించని అసమర్థ ప్రభుత్వం అని మండిపడ్డారు. కమీషన్ ఇస్తేనే మంత్రులు పని చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్, కాంగ్రెస్ కమీషన్లను తట్టుకోలేక తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలయిందని అన్నారు. "తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉంటే, గవర్నర్‌తో చెప్పించిన ప్రతి పదం అబద్ధం, ఆయన నోటి నుండి వచ్చిన ప్రతి మాట అసత్యం, ప్రతి వాక్యం పచ్చి మోసం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.